epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 | సంచిక : 175 | శనివారం, 22 నవంబర్ 2025 | పేజీలు : 04



# అందరి సహకారంతోనే అవార్డులు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** జల సంజయ్ జన భగీ దారి 1.0 కార్యక్రమం లో భాగం గా.. జాతీయ స్థాయి లో జిల్లాకి అవార్డు వచ్చిన సందర్భంగా క్షేత్ర స్థాయి లో కృషి చేసిన వివిధ శాఖల అధికారులకు గురువారం కలెక్టర్ రిజ్వాన్ బాషా అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమష్టి కృషి చేస్తేనే కేంద్ర, రాష్ట్ర స్థాయి లో పలు అంశాల్లో జిల్లా కి అవార్డు లు వచ్చాయన్నారు. మున్ముందు కూడా జిల్లాను అన్ని రంగాల్లో ఉన్నత స్థానాల్లో నిలబెట్టేందుకు ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో అందరం భాగస్వామ్యం కావాలన్నారు. జల సంచాయి.. జన భాగీ దారి 2.0 లో జిల్లాకి ఇంకా మంచి ఉన్నత ర్యాంక్ వచ్చేందుకు.. ఇప్పటి నుండి ఒక పక్క కార్యాచరణతో ముందుకు పోవాలన్నారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజా మహేంద్ర నాయక్, ఆర్డీ వో వెంకన్న, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ సుహాసిని, డి ఆర్డీ ఓ వసంత, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, ఎంపీడీఓ లు, ఎంపీ ఓ, పంచాయతీ సెక్రటరీ లు, అంగన్వాడీ టీచర్ లు,తదితరులు పాల్గొన్నారు.


### పథకాల ప్రచారంలో మీడియా పాత్ర కీలకం

ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి నిరు పేదకి అందించే ప్రక్రియలో మీడియా రంగం ప్రధాన పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లాకి వివిధ అంశాల్లో కేంద్ర, రాష్ట్ర స్థాయిలో అవార్డులు వచ్చిన నేపథ్యంలో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సహకారం అందిస్తున్న జిల్లా మీడియా వారికి అభినందన కార్యక్రమాన్ని కలెక్టర్ గురువారం కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రారంభించే ప్రతీ సంక్షేమ పథకం ప్రతి గడపకి చేరవేయడంలో మీడియా పాత్ర విశేషంగా ఉంటుందన్నారు. జిల్లాలో ఏ కార్యక్రమాన్ని మొదలు పెట్టిన... సహకరిస్తూ క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేరే వేసి.. ఆ కార్యక్రమం విజయవంతం అయ్యేలా వివిధ ప్రచార సాధనల ద్వారా మీడియా వారు సహకారం ఇవ్వడం వల్లే దేశ, రాష్ట్ర స్థాయి లో జిల్లాకి అవార్డులు వస్తున్నాయన్నారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజా మహేంద్ర నాయక్, ఆర్డీ ఓ వెంకన్న, డీపీఆర్వో పల్లవి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.









CHAMALA KIRAN KUMAR REDDY
MEMBER OF PARLIAMENT
(LOK SABHA)
MEMBER - HOUSING AND URBAN AFFAIRS
MEMBER - CONSULTATIVE COMMITTEE FOR MINISTRY OF TEXTILE

501, Kaveri Apartment,
Dr. B.D. Marg, New Delhi-110001.
Cell : 9908355699, 9499100398
9000788822
Villa No. 36, Aparna Shangrila
Gachibowli, Hyderbad-32.

Lr.No 1517/MP-BNG-14/2025, Dated:25.08.2025

To
The General Manager,
South Central Railway,
Secunderabad.

**Subject:** Request to Resolve Railway-Related Issues in Muttireddygudem Village, Yadadri Bhuvanagiri District.

Respected Sir,

I am writing to bring to your kind attention several pressing concerns raised by the residents of Muttireddigudem village, located in Yadadri Bhuvanagiri district, regarding ongoing and incomplete railway-related works in their area.
These issues are significantly affecting daily life and public safety. I respectfully request your intervention to resolve the following matters in a timely and effective manner:
1.Construction of a Railway Underpass at Muttireddygudem Crossing at present, there is no proper underpass or safe railway crossing in the village. As a result, local residents including schoolchildren and elderly individuals are forced to cross the tracks under unsafe conditions. A dedicated railway underpass is urgently required to ensure public safety and smooth connectivity.
2.Damage to Village Roads Due to MMTS Track Works During the ongoing MMTS railway track works, heavy trucks transporting soil and construction material are extensively using the village connecting road. This has led to severe road damage, making it difficult for vehicles, school transport, and emergency services to pass. I request you to kindly direct the concerned contractors to:

- Immediately repair the damaged road,
- Use alternate routes wherever feasible, and
- Restrict heavy vehicle movement during peak school and office hours.

3.Delay and Lack of Communication Regarding the Sanctioned Flyover Project It was publicly announced through press releases that a flyover bridge at this location had been sanctioned under my parliamentary initiative. However, local railway officials have not provided any clear updates or timeline for the commencement of this project. This has led to confusion and unrest among the residents. I request that your office issue:

- An official project status update, and
- A tentative timeline for commencement and completion.

Addressing these issues will significantly improve safety, transport connectivity, and public satisfaction in the region. I trust that your office will consider this request with urgency and take necessary action.

With regards,

Yours Sincerely

( CHAMALA KIRAN KUMAR REDDY)

## ముత్తిరెడ్డి గూడెం వద్ద

# ఆర్‌యూబీకి ఒకే..

- ఫలించిన ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి కృషి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** యాదాద్రి భువనగిరి జిల్లా ముత్తిరెడ్డిగూడెం క్రాసింగ్ వద్ద రైల్వే అండర్పాస్ (RUB) కోసం ప్రజలు సంవత్సరాలుగా చేస్తున్న డిమాండ్ను భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయవంతంగా నెరవేర్చారు. 2025 ఆగస్టు 25న ఎంపీ చామల సమర్పించిన వినతిపత్రాన్ని పరిశీలించిన తరువాత, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అధికారికంగా తన లేఖ ద్వారా వివిధ అభివృద్ధి పనుల మంజూరు విషయాలను ఎంపీ చామల గారికి తెలిపారు. ముట్టిరెడ్డిగూడెంలో రైల్వే అండర్పాస్ (RUB) ఆమోదం, ఎంఎంటీఎస్ పనుల వల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముత్తిరెడ్డిగూడెం గ్రామ, పరిసర ప్రాంత ప్రజల సమస్యలను పరిగణనలోకి తీసుకొని రైల్వే శాఖ అత్యంత వేగంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే అండర్పాస్ ఆమోదం, రోడ్ల మరమ్మతులకు హామీ ఇవ్వడం ద్వారా ప్రజా రక్షణ, రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడతాయని అలాగే పనులు వేగంగా పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షిస్తానని తెలిపారు.




# చేర్యాల సీఐపై చర్యలు తీసుకోవాలి

- సీపీ, ఏసీపీలకు ఫిర్యాదు చేసిన సీపీఎం బృందం



**చేర్యాల, మన చౌరాస్తా :** కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి తో కుమ్మక్కై రియల్ ఎస్టేట్ వ్యాపారులతో భూ సెటిల్మెంట్ల లావాదేవీల్లో పాల్గొంటూ ప్రతిపక్ష పార్టీల నాయకులపై, కార్యకర్తలపై అక్రమ కేసులు, బైండవరీ కేసులు బనాయిస్తూ చేర్యాల ప్రాంత ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.శ్రీనుపై చర్యలు తీసుకోవాలని గురువారం రోజున పోలీస్ కమిషనర్ సిద్దిపేట, అసిస్టెంట్ కమిషనర్ హుస్నాబాద్ కి ఫిర్యాదు చేశారు. సీఐ శ్రీను వ్యవహరిస్తున్న తీరుపై దర్యాప్తు జరిపించి తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున చేర్యాల సిపిఎం కార్యాలయంలో శెట్టిపల్లి సత్తిరెడ్డి అధ్యక్షతన చేర్యాల ప్రాంత జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శిల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆముదాల మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ శ్రీను వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని, అధికార పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అండతో ప్రతి మండలానికి అనుచరున్ని ఏర్పాటు చేసుకొని గుట్టుచప్పుడు కాకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అన్యాయం జరిగిందని పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారిని బెదిరించి తన దారికి తెచ్చుకోవడం చేతివాటం ప్రదర్శించడం వినకుంటే చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న ఎస్సై లతో బైండవరి కేసులు, అక్రమ కేసులు బనాయించి ఎఫ్ ఐ ఆర్ లు చేయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, బాధితులకు రక్షణగా ఉండే చేర్యాల ప్రాంత రక్షక బట నిలయాలలో రక్షణ లేకుండా చేస్తున్నాడని నీతి పలుకులు పలుకుతూ తన ఉగ్రరూపాన్ని అమాయక ప్రజల పైన చూపిస్తున్నాడని చేర్యాల సర్కిల్లో ఇతని బాధితులు అనేక మంది ఉన్నారని మును ముందు ఇతని ప్రవర్తనలో మార్పు తెచ్చే విధంగా పై అధికారులు సి ఐ ఎల్ శీను పై సమగ్ర దర్యాప్తు నిర్వహించి చేర్యాల సిఐ ఎల్ .శీను పై తగు చర్యలు తీసుకొవాల ని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో ఈ ప్రాంత ప్రజలను ఏకం చేసి పోరాట, నిరసన కార్యక్రమాలకు పూనుకుంటామని ఈ పోరాట నిరసన కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు పార్టీలకతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, బుద్ధి పడగ కృష్ణారెడ్డి, తాడూరి రవీందర్ చేర్యాల మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్ తెగి పాడి గేదె మృతి



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్ తెగిపడి పాడి గేదె మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పాడి రైతు గిరిబోయిన వెంకట్రాజం కు చెందిన గేదె, ఇంటి పక్కన మేతకోసం కట్టివుంచగా, పై నుండి తెగి పడిన విద్యుత్ వైర్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.మృత గేదె విలువ సుమారు ₹1,20,000 ఉంటుందని బాధిత రైతు తెలిపాడు. పాడి జంతువు తమ జీవనాధారం కాగా, దాని మరణంతో కుటుంబం ఆర్థికంగా నష్టపోయిందని, ప్రభుత్వం నుండి తక్షణ సాయం అందించాలని కోరుతున్నారు.

# ఏసీబీ కి చిక్కిన మిషన్ భగీరథ డీఈ



**జనగామ, మన చౌరాస్తా :** పాలకుర్తి మండల మిషన్ భగీరథ డిఈ సంధ్యారాణి పాలకుర్తి కి చెందిన ఓ కాంట్రాక్టర్ దగ్గర నుండి చేసిన పని బిల్లులు క్లియరెన్స్ కోసం పదివేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కింది. సంవత్సరాలు గడుస్తున్న చేసిన పనికి బిల్లులు చేయమని అడుగగా ప్రతిసారి దాటవేస్తూ పలుమార్లు డబ్బులు తీసుకుందని, మరల ఒకసారి డబ్బులు అడగగా విసిగిపోయి ఏసీబీని ఆశ్రయించానని బాదితుడు తెలిపారు. ఏసీబీ అధికారులు పక్కా సమాచారంతో అధికారిని పట్టుకున్నారు.

# మూఢనమ్మకాలపై ప్రజలను చైతన్యం చేయాలి



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** సమాజ పురోభివృద్ధికి ఆటంకంగా మారుతున్న మూఢవిశ్వాసాలను నిర్మూలించాల్సిన అవసరం ఉందని బచ్చన్నపేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పోటీల్లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి చెకుముకి పరీక్షలు ఎంతో ఉపకరిస్తాయని, నేర్చుకున్న విజ్ఞానాన్ని జీవితంలో అమలు చేయాలని విద్యార్థులకు సూచించారు. పోలీస్ శాఖ కూడా మూఢనమ్మకాల నిర్మూలన కోసం ప్రచార జాతాలు నిర్వహిస్తోందని, జనవిజ్ఞాన వేదికలాంటి సంస్థలు చేస్తున్న సేవ ప్రశంసనీయమని పేర్కొన్నారు. జెవివి జిల్లా కార్యదర్శి రసాల బాలరాజ్ మాట్లాడుతూ మండలంలోని 15 పాఠశాలల్లో పాఠశాల స్థాయి చెకుముకి పరీక్షలు నిర్వహించామని, మండల స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల్లో నాలుగు టీంలు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించాయని తెలిపారు. ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం : టీజీఎంఎస్ బచ్చన్నపేట, కేజీబీవీ బచ్చన్నపేట్, ప్రభుత్వ తెలుగు మీడియం : జెడ్పీహెచ్ఎస్ కట్కూర్, ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం : రా మ కృష్ణ విద్యాలయం, బచ్చన్నపేట విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో జెవివి బాధ్యులు సుధీర్ రెడ్డి, కృష్ణమూర్తి, యాదగిరి, ఉపాధ్యాయులు జీవన కుమారి, అంకుశావళి, నరసింహులు, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్జేయూ జనగామ జిల్లా

# ప్రధాన కార్యదర్శిగా గన్ను కార్తీక్

## కార్యనిర్వహణ కార్యదర్శిగా తుంగ కౌశిక్





జనగామ, మన చౌరాస్తా : తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గన్ను కార్తీక్ను నియమిస్తున్నట్టు జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ పేర్కొన్నారు. పట్టణంలోని కెమిస్ట్ భవన్లో యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎం.శివకుమార్, గౌరవ సలహాదారుడు చీల కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో కార్తీక్కు నియామక పత్రం అందజేశారు. అదేవిధంగా కార్యనిర్వహణ కార్యదర్శిగా తుంగ కౌశిక్ ను నియమించారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు పలు తీర్మాణాలు చేశారు. గతంలో ఇక్కడ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేసిన బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్ రాష్ట్ర కమిటీకి, చీల కిరణ్కు జాతీయ కమిటీకి సిఫార్స్ చేస్తూ తీర్మానించారు. అలాగే రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు నిర్వహించడంతో పాటు సామాజిక కార్యక్రమాల్లో జిల్లా కమిటీ ముందజలో నడిచే విధంగా పలు ప్రణాళికలు రూపొందించారు. సమావేశంలో టీఎస్జేయూ జిల్లా కోశాధికారి కొన్నె ఉపేందర్, టీఎస్జేయూ జిల్లా ఉపాధ్యక్షులు గంగిశెట్టి మహేశ్కుమార్, గుడికందుల కృష్ణ, చిటుకుల ఆంజనేయులు, సహాయ కార్యదర్శి పి.రాజు, కార్యవర్గ సభ్యులు కొండ శ్రీనివాస్, పి.అనీల్బాబు, గందు రాజు, సల్ల రవీందర్, అఫ్రోజ్, ఓంకార్, రమేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎంసీహెచ్ వద్ద అన్న ప్రసాద వితరణ

**జనగామ, మన చౌరాస్తా :** ఇరుగు చరిష్మా పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులు శ్రీసాయి చంద్ర ఫౌండేషన్ చైర్మన్ ఇరుగు సిద్ధులు, ఇరుగు హేమలత, కుమారుడు రోహిత్ సహకారంతో జనగామ మాతా శిశు ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్, ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ పుట్టిన రోజు జరుపుకుంటున్న చరిష్మాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనగామ అమ్మ ఫౌండేషన్ టీం జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో నిరాశ్రయులకు నిరుపేద కుటుంబాలకు అనాథలకు ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకుని ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, గండి ఆంజనేయులు, ధనలక్ష్మి, చట్ల దానియెలు, మిద్దెపాక మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు శుభాకాంక్షలు



కొమురవెల్లి, మన చౌరాస్తా : ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవం సందర్భంగా కొమురవెల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ మత్స్యకారులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జీవనాధారంగా మత్స్య వృత్తిని ఆశ్రయించి కష్టపడుతున్న గంగపుత్రులు, బెస్తలు, గుండ్లలు, ముదిరాజ్ సమాజాలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. పేద కుటుంబాల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో చేపల పెంపకం, చేప పిల్లల పంపిణీ కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రతి కుటుంబం అభివృద్ధి దిశగా అడుగులు వేయాలన్నారు.



# మూఢవిశ్వాసాలను దూరం చేయాలి

## సీఐ సత్యనారాయణ రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** సమాజ పురోభివృద్ధికి ఆటంకంగా మారిన మూఢవిశ్వాసాలను పారద్రోలడంలో జనవిజ్ఞాన వేదిక కృషి అభినందనీయమని జనగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి జనగామ మండల స్థాయి పోటీలు యువన్ డౌగ్లస్ స్కూల్ లో మండల కన్వీనర్ కెవెల్ మర్రెడ్డి అధ్యక్షత న జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఒక వైపున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కూడా మూఢనమ్మకాలపై ప్రచార జాతాలను నిర్వహిస్తున్నామని, జనవిజ్ఞాన వేదిక లాంటి సంస్థలు కూడా విశేషంగా కృషిచేస్తున్నాయని, పిల్లల లో శాస్త్రీయ విజ్ఞాన పెంపు కోసం చెకుముకి లాంటి పరీక్షలు ఉపకరిస్తాయని అన్నారు. జీవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమా దేవి మాట్లాడుతూ పాఠశాల స్థాయి పరీక్షలను మండలంలోని 26 పాఠశాలల్లో నిర్వహించామని, మండల స్థాయి పరీక్షలకు మండలంలోని 26 పాఠశాలల నుండి విద్యార్థులు హాజరయ్యారని, వారిని నుండి 4 టీంలు డిసెంబర్ 28న జరిగే జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించాయని వివరించారు. కార్యక్రమంలో ఏఎంవో శ్రీనివాస్ , జీసీడీవో గౌసియా బేగం, జీవీవీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రావు, యువన్ డౌగ్లస్ కరెస్పాండెంట్ జాయ్ డేవిడ్ , వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

**మహాదేవపూర్, మన చౌరాస్తా :** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీలను జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు, టీ.బి. ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. జడ్పీ స్కూల్స్ కేటగిరీలో మొదటి స్థానం జడ్పీహెచ్ఎస్ కాళేశ్వరం, రెండో స్థానంలో జడ్పీహెచ్ఎస్ మహాదేవపూర్ బాలికలు, రెసిడెన్షియల్ స్కూల్స్ కేటగిరీలో కేజీబీవీ మహాదేవపూర్ మొదటి స్థానం, టీజీటీఏఎస్ కాళేశ్వరం రెండో స్థానం, ప్రైవేట్ స్కూల్స్ కేటగిరీలో గ్రీన్ ఉడ్ హైస్కూల్ మహాదేవపూర్ మొదటిస్థానం, గుడ్ మార్నింగ్ హైస్కూల్ రెండవస్థానంలో నిలిచారు. విజేతలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మహాదేవపూర్ మండల విద్యాధికారి ప్రకాష్ బాబు, స్కూల్ కాంప్లెక్స్ మహాదేవపూర్ బాలుర ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ ల చేతుల మీదుగా జ్ఞాపికలతోపాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జన విజ్ఞానవేదిక మండల ప్రధాన కార్యదర్శి ఎం. మధు, మహాదేవపూర్ బాలికల పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు హోలీపాషా, ప్రాథమిక పాఠశాల మహాదేవపూర్ ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, సైన్స్ ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, దయానంద్, సువర్ణ, కార్తీక్, రాజబాపు తదితరుల పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో కంటి పరీక్షా శిబిరం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా జనగామ మండలంలోని పెద్ద పహాడ్ గ్రామంలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా, ఆరోగ్య మరియు నైపుణ్యాల అభివృద్ధికి ఉద్దేశించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను దత్తత తీసుకోవడంతో పాటు విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు అప్గ్రేడ్, మై క్లాస్ రూమ్ సంస్థ సహకారముతో కళ్ళ జోడులు పంపిణి, వాసన ఐ కేర్ వారిచే కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా AAPC చైర్మన్ శిరీష మాట్లాడుతూ పాఠశాలల బలోపేతం కొరకు ముందుకు రావడం అభినందనియం అని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీహరి మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ తమ పాఠశాలను దత్తత తీసుకొని పిల్లలకు అవసరం అయిన "కంప్యూటర్, సైన్స్ ల్యాబ్, స్పోకెన్ ఇంగ్లీష్ మరియు మోటివేషన్ లాంటి అంశాలపై దృష్టి సారించడం ద్వారా తమ పిల్లల అభివృద్ధికి ఎంతగానో సహాయ పడుదుంతన్నారు. ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల, ఎర్త్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ రాజు ,ఆంజనేయులు, మోటివేషన్ స్పీకర్ నరేష్ పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**కొడకండ్ల, మన చౌరాస్తా :** కొడకండ్ల మండల కేంద్రంలోని బయన్న వాగుపై రూ. 9 కోట్లు 35 లక్షల వ్యయంతో నిర్మించబోయే రెండు చెక్‌డ్యామ్‌ల నిర్మాణ పనులకు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సాగునీటి అవసరాల తీర్చడంలో చెక్‌డ్యామ్‌లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, మండల అధ్యక్షులు సురేష్ నాయక్, ఏఎంసి వైస్ చైర్మన్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. రామేశ్వరం గ్రామంలో చెన్నూరు రిజర్వాయర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రామస్తుల ఆశలను నెరవేర్చేలా, ఆయా ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు, సాగునీటి సదుపాయాలు మెరుగుపరచేందుకు ఈ బ్రిడ్జి కీలక భాగమని అధికారులు తెలిపారు. పాలకుర్తి మండలంలో పలు గ్రామాల్లో ఎమ్మెల్యే మహిళలకు పండుగ చీరలను పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు కుమారస్వామి పోగు శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చెకుముకి సైన్స్ సంబురాలు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ను శుక్రవారం జడ్పీహెచ్ఎస్ బాలుర ముల్కనూరులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వి. వసంతరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి మారేపల్లి సునీత రాణి మాట్లాడుతూ "విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి జనవిజ్ఞాన వేదిక ఎంతో కృషి చేస్తోంది. విద్యార్థులు మూఢనమ్మకాలను నమ్మకుండా శాస్త్రీయ ఆలోచనను అభివృద్ధి చేసుకోవాలి" అని సూచించారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న భీమదేవరపల్లి ఎస్సై రాజు మాట్లాడుతూ "విద్యార్థులు ఇటువంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. స్టేజ్ ఫియర్ లేకుండా ప్రతి విద్యార్థి సభలో మాట్లాడగలగాలి. గణిత, శాస్త్ర జ్ఞానం జీవన నైపుణ్యాలకు బలమైన పునాది" అని అన్నారు.ప్రత్యేక అతిథిగా పాల్గొన్న జనవిజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రామంచ బిక్షపతి మాట్లాడుతూ "రాజ్యాంగంలోని ఆర్టికల్ 51A(H) ప్రకారం ప్రజల్లో శాస్త్రీయ వైఖరి, ప్రశ్నించే తత్వం, పర్యావరణ పరిరక్షణ భావనలను పెంపొందించడం ప్రతి పౌరుడి బాధ్యత. ఈ లక్ష్యాలతో పని చేస్తోంది" అన్నారు.



# ఆలయంలో టీజీబీ జీఎం సుధాకర్ పూజలు

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పాలకుర్తిలో ని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జనరల్ మేనేజర్ టీ సుధాకర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట టీజీబీ బ్యాంక్ పాలకుర్తి బ్రాంచ్ మేనేజర్ ఏ సమీర్ కుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు, దేవగిరి లక్ష్మన్న,డివిఆర్ శర్మ,అనిల్ కుమార్, నాగరాజు, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

